బాదేపల్లి నగరపంచాయతి.

లేఖ నెం ఎ 1/798/2017. తేది 24.04.2017

## కౌన్సిల్ తీర్మానము

విషయము :- బాదేపల్లి నగరపంచాయతి - ఆస్తి పన్ను — కొత్తగా ఏర్పాటు చేయబడిన మున్సిపాలిటీ / నగరపంచాయతి లలో ఆస్తి పన్ను విధింపు — పన్ను రేటు నిర్ణయించుట గురించి —కౌన్సిల్ వుద్దేశ్యము స్పష్టపరుచుట గురించి .

సూచన :- శ్రీయుత కమిషనర్ మరియు సంచలకులు ,పురపాలక పరిపాలనశాఖ తెలంగాణ గారి సర్క్యులర్ ఆర్ ఒ సి నెం , 226/2014 యం 1 , తేది 20/10/2016

@@@

తేది 13/05/2016 నాడు బాదేపల్లి నగర పంచాయతి స్పెషల్ ఆఫీసర్ గారి అధ్యక్షతన శ్రీయుత కమీషనర్ మరియు సంచలకులు పురపాలక పరిపాలన శాఖ వారి ఆదేశానుసారము కొత్తగా ఏర్పాటు చేయబడిన మున్సిపాలిటీలలో /నగరపంచాయతిలలో ఆస్తి పన్ను విధింపు నకు తీర్మానము.

**ఎజెండా అంశము :-**

52 ) పురపాలక శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ వారి సర్క్యులర్ ఆర్ ఒ సి నెం , 226/2014 యం 1 , తేది 20/10/2016 ద్వారా కొత్తగా ఏర్పాటు చేయబడిన మున్సిపాలిటీలలో / నగరపంచాయతిలలో ఆస్తి పన్ను విధింపు గురించి ఉత్తర్వులు జారీ చేయనైనది బాదేపల్లి నగర పంచాయతి జి.ఓ.యం.ఎస్ నెం.41 తేది 04-02-2015 నుండి ఏర్పాటు చేయనైనది ,ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టము లోని సెక్షన్ 51 ప్రకారము ప్రతి మున్సిపల్ / నగరపంచాయతి కౌన్సిల్ తీర్మానము ద్వారా ఆస్తి పన్ను విధించవలసి యున్నది . అట్టి పన్ను విధించుటకు నిర్ణయము తీసుకొనిన తీర్మానములో ఆస్తి పన్ను రేటు ,యే తేది నుంచి పన్ను విధించవలసి యున్నది నిర్ధారించవలయును .

1) ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని సెక్షన్ 82 (2) లో కౌన్సిల్ వారు భవనములు మరియు భూముల మీద ఆస్తి పన్ను విధించుటకు మరియు వాటి సంవత్సరము అద్దే విలువ మీద ఆస్తి పన్ను విధించుటకు మరియు వాటి సంవత్సరపు అద్దె విలువ మీద ఎంత శాతము ఆస్తి పన్ను విధించుటకు సంకల్పించినారో దిగువ విధముగా ప్రతిపాదించవలసియున్నది.

| ఆస్తి పన్ను స్వభావము | సంవత్సరపు అద్దె విలువలో ఆస్తి పన్ను విధించుటకు ప్రతిపాదించిన శాతము | |
|---|---|---|
| | నివాస భవనములు | నివాసేతర భవనములు |
| సాదరణ ప్రయేజనములకు పన్ను | 8% | 13% |
| నీటి పన్ను | 3% | 3% |
| డ్రైనేజి పన్ను | 3% | 3% |
| స్కావెంజింగ్ పన్ను | 3% | 3% |
| లైటింగ్ పన్ను | 3% | 3% |
| **మొత్తం** | **20%** | **25%** |

వ్యవసాయ పనులకు ఉపయోగించని మరియు భవనములకు చుట్టు ప్రక్కల లేని భూముల మీద ( ఖాళీ స్థలములు ) వాటి మూలధనములో దిగువాతెలిపిన శాతము ఆస్తి పన్ను విధించుట గురించి.

| ఆస్తి పన్ను స్వభావము | మూలధనము విలువలో విధించ బడిన ఆస్తి పన్ను శాతము |
|---|---|
| సాధరణ ప్రయోజనములకు పన్ను | 0.10% |
| నీటి పన్ను | 0.04% |
| డ్రైనేజి పన్ను | 0.02% |
| స్కావెంజింగ్ పన్ను | 0.02% |
| లైటింగ్ పన్ను | 0.02% |
| **మొత్తం** | 0.20% |

నగరపంచాయతితీర్మానము నెం .52 ద్వారా పైన తెల్పిన ఆస్తి పన్నులు 01.10.2017 నుంచి విధించుటకు ఆమోదించనైనది.

(నోట్ :- ఒక రూపాయి ఆస్తి పన్నుకు 8 పైసలు గ్రంథాలయము సెస్సు వసూలు చేయవలయును.)

CR. NO. 101 Dt 30/5/17

30/5/17

స్పెషల్ ఆఫీసర్

బాదేపల్లి నగరపంచాయతి